శ్రీమహాభారతాంతర్గత

# భీష్మప్రతిజ్ఞ

---

## నాంది.

శ్రీ భూసతులు చేతుల్ మోడ్చి, శ్రోత్రముల్ నుతింపన్ గృపా
దృగ్భూతి న్వసుధాపరిలోకసముదాయంబుల్ దీపించు వెన్నుండు మ
ద్దేవుం డధ్యక్షుడై ... త్రోసెన్ ... ఖండంబంద నే
యే నాయకుఁడై ... మిమ్ము న్సార్థ
[సంధాయియై.

ఉ॥ కోరికమీఱఁగా వనజనేత్రము మాలికిం బ్రియమునన్ ఘటింపఁగాఁ
గోరి సురాళితోడ సురేశ్వరుఁ జేరి రణం బొనరించి మించి, యం
భోరుహనేత్రుఁడున్ వనజభామను గొనితెచ్చి యొసఁగు సత్యభా
మామనోహరుండు ప్రోచు నసమానశుభాభ్యుదయాప్తి సభ్యులన్.

(నాంద్యంతమయినది)

సూత్రధారి—సకలకళాపరిపూర్ణు లగు సభాసదుల కానందంబు నాటక
ప్రదర్శనంబునం గలుఁగఁగలదు! (ఆలోచించి) ఏమీ, స్మరణకు
రాకున్నదే! నా యర్ధాంగిని రావించియైన నాలోచించెదఁగాక!
—ప్రేయసీ! సన్నిధి కరుగుదెంచుము.

(తెరలో "వచ్చుచుంటి" నని వినఁబడును.)

ఏమీ, వచ్చుచుంటినని పల్కియు నింకను రా నాలసించెనే! ఛీ!
చేయఁబూనిన కార్యము నెఱవేఱినఁగాని యాఁడువారు మఱియొక
కార్య మూహింపరుకదా!

ఘులకుఁ బ్రమోదమిచ్చె; శ్రమఁ దూఁగిన పూరుషులున్ సతీమత ల్లులు వనవాసమున్ సలుప లోలుపులైరి వసంతవేళలన్.

**సూత్ర**—నటీ! నీగానమాధుర్యమునకును, వనాంతసౌందర్యమునకును సంతసించితి. (తెరవంకఁ జెవియొగ్గి) ప్రేయసీ! అరణ్యవాసక్లేశము ను భరింపఁజాలక డస్సిన మేనితోఁ శ్రమాపనయనమునకై చింతిం చుచున్నట్లు సమీరకుమారుం డిటకు వచ్చుచున్నవాఁడు. ఇంక మన ము వెళ్ళుదము రమ్ము.

**నటి**—సమీరకుమారుం డన నే నెవ్వఁడు? వసంతఋతువనాంతమునందలి మలయసమీరకిశోరమా యేమి?

**సూత్ర**—కాదు కాదు. దుష్టుఁడగు శకుని ప్రేరణంబున నొనర్పం బడిన మాయాద్యూతంబునఁ గోలుపోయిన రాజ్యసామ్రాజ్యంబుచేఁ బంచపాం డవులు పదిరెండేండ్లరణ్యవాసక్లేశం బనుభవింపవలసి వచ్చె. సహజ సుకుమారులగు నా పాండునందనులు దుష్టబుద్ధి యొనర్చిన యరణ్యవాసభారం బునఁ దూఁగుటంజేసి తనవారు బన్నంబులఁ బొందుచుండఁ దన్ప్రి మాపహారణాసక్తుండై ధర్మరాజానుజుం డగు భీముం డిటు చను దెంచుచున్నవాఁడు. కావున బోవుదము రమ్ము.

(నిష్క్రమింతురు)

ఇది ప్రస్తావన.

గన్నదిలేదు స్వప్నమును గాంచెడు పట్టునకైన; నిక్కువం
బెన్నటికైన భ్రాతృకుల నేర్పడునే గిలిగింత లెంతయున్.

మఱియు,

మ॥ కురురాజుం గని మీర లెంతయు మదిం గొండంతగా నెంచి యా
నరనాథాధము దౌష్ట్యముం దలఁచి యన్నా! భీతిపై మీర లీ
కరణిం బల్కఁగనేల? యాతనికిఁ గాంగన్ దోడు గంధర్వకి
న్నరు లేతేరిన నే నెదుర్కొని రయానం బర్వు లెత్తింపనే?

కావున సందియం బుడిగి యీకుందరదన మనోభీష్టం బీడేర్పఁ బ్రార్థితులరు.

ధర్మ—భీమన్నా! నీ వంతటివాఁడవే యగుదువు. కాని,

చ॥ అరయఁగ నొక్కసందియము నందెద నీహరిణాక్షి కోరికల్
నెరప నశక్యమైనయవి; నీమది నెంచినయట్లు కాదు; భీ
కరతరయక్షరాక్షసనికాయములుండెడు నీవనంబునం
దరుణినిఁ గూడి యొంటిమెయిఁ దమ్ముఁడ! పోవుట కష్టసాధ్యమౌ.

మఱియు మన యర్జునుండు కూడ మత్సాన్నిధ్యమున లేకుండుటయుఁ బొసంగె. కవలన్ననో బాలప్రాయులు. ఇట్టియెడ నొంటిగ నాఁడుదానిం గొని నీవు చనుటయు, మేమిట మిన్నక పడియుండుటయు సమంజసమా? దుర్యోధనుని దుస్తంత్రంబులు నీ వెఱుంగవా? కావున భీమసేనా! నీవిప్పు డొంటిగ నేగుటయే లెస్స.

భీమ—అన్నయ్యా! మీరిట్లేల సంకోచించెదరు? సుయోధనుం డొకఁడననేల? త్రిమూర్తు లొక్కుమ్మడి నెదిరించినను మాకు లెక్కయా? అదిగాక,

చ॥ అమరపురంబునుండి మన యర్జునుఁ డిప్పుడె రాఁగలండుసూ;
శమనకుమార! దుష్టగుణశాలి సుయోధనుఁ డిందు వచ్చెఁబో
నమితబలాఢ్యులైన కవ లాతని నీచమడంచలేరె?—పా
పము గనుగాదె వల్లభుఁడు పత్నియభీష్టము దీర్పకుండినన్.

ఇవి తమకు సంవేద్యంబె! కావున,

గీ॥ కరుణతోడుత నీదంటి । గమనకోర్కెఁ
దీర్ప సెలవిండు; వెరపేల । ధీవిశాల!
కష్టములె యిచ్చునేనియుఁ । గడప మనకుఁ
దోడునీడగఁ గృష్ణుండు । లేఁడె! యనఘ!

ఇపుడు మీకుఁ దోఁపఁగ.

చ॥ ఉరుతరబాహువిక్రము ఘు । టోత్కచు నియ్యెడ నిల్పువాఁడ నే
మరకయె కొల్పునాతఁ డను । మాత్రము సంశయమందఁబోక; యీ
సరసిజపత్రలోచనను । జయ్యన నావెనువెంట నంప నా
దర మలరార వేఁడెద నె । దన్ గరుణింపు కృపాపయోనిధీ!

(అని పాదముల వ్రాలును.)

నకు—(ధర్మజు నుద్దేశించి) అన్నా! సుగుణసంపన్నా!

చ॥ ధరఁగలరాజసత్తములఁ । దావకకీర్తి మహాప్రతాపముల్
పరమసముజ్జ్వలంబులు, ప్ర । భంజనపుత్రుని బాహువిక్రమ
స్ఫురణ దిగంతవిశ్రుతము, । పూజ్యుఁడు ఫల్గునుఁడెన్న నాజిలోఁ
బురహరుగెల్చి పాశుపత । మున్ గొనఁజాలిన శౌర్యశాలియౌ.

మఱియుఁ బరమమిత్రుండును బాంధవుండును నగు వెన్నుండు మనపాలంగలుగ మన కేటివెఱపు? భవదాజ్ఞాబద్ధులై యొక్కింత వెఱపుగలిగియుందురు గాని లేకున్న మీసోదరు లెదుర్కొన నా సుయోధనుం డన నెంత; వాని సైన్యమన నెంత? దేవగణంబులెల్ల నొక్కుమ్మడి యెత్తివచ్చినను నీయనుజులం దొక్కఁడొక్కఁడ వారిం బారఁదోల సమర్థుండు. అట్టియెడ శక్తిసామర్థ్యంబులఁ దలంపక తా రిట్లు తలపోయనేల? కాదనక ద్రౌపదిం గొనిచన సెలవొసంగుఁడు.

సహ—అన్నయ్యా!

గీ॥ వెఱపుమేయి మాతృగర్భంబు । జొరఁబడినను
సుదతు లాఁగలకష్టముల్ । తొలఁగఁగలవె?

(తెరలో)

భీము — ఓగంధమాదనసమీపచరు లగు వనచరులారా!

ఉ॥ తూరుపుదిక్కునంతఁ దన ♦ దోఃపటిమంబున గెల్చి కప్పముల్
సారెకుఁ గొంచు నేనృపతి ♦ సల్పె ధరన్ మును రాజసూయ మా
శూరివతంసుఁడౌ శమన♦సూనుని తమ్ముఁడ! భీముఁడన్ మదం
బారఁగ హేమకంజములకై యిటు వచ్చితి జాడఁ దెల్పరే?

హను — (విని సంతోషించి) ఆహా! వీఁడు వృకోదరుండు. సకల వీరాగ్రణి. ఉదగ్రబలము నిగ్రహింపఁబడిన బకాసురగర్వసామ్రాజ్య సంవీతుండు. వజ్రతుల్యమైన తన ముష్టిప్రహారములచే రాజసూయాధ్వరమునకు బహుస్వరూపుం డగు మగధనాథుని వధించిన మహావీరుండు. ఈభీముఁడు నాకు దృష్టిగోచర మగుటఁ జిరకాలమునుండి యీగిరిగహ్వరమందుండిన నాయునికి నేటికి ఫలప్రదమైనది. (కొంచెమాఁగి) — ఏమి ఆశ్చర్యము! మహావీరసంపన్నుఁడు. శ్రమ యన నెఱుంగనివాఁడు. ఇతని పాదవిక్షేపముచేఁ బ్రతిపదమునకు శిలలు చూర్ణము లగుచున్న యవి; పిక్కల రాపిడిచే మార్గమునకిరుపార్శ్వములఁగల వృక్షములు భగ్నము లగుచున్న యవి. ఇట్టి యుద్దామగతిగల వాఁడైనను శరీరమునందు స్వేదకణములు పుట్టుటలేదు; నిట్టూర్పుల నైనను విడుచుటలేదు, ఏమి యీతని యద్భుతగమన క్రియ! — ఇం దాశ్చర్య మేమున్నది? ఇతని పుట్టువునకు వాయుదేవుండుగదా కారణము! మరియు నమానుష మగు నేదేనొక పరాక్రమశక్తి లేనిచో మనుష్యసాధారణులకు దుఃప్రవేశ మగు నీవనముఁ బొరుట కితం డెట్లుసమర్థుం డగు? నేను త్వరలో నపరిజ్ఞాతస్వరూపుండనై కొంతకాల మీతనితో వినోదసంపాదనముఁ బొందుట కీతని యాగమనమార్గ మరికట్టెదఁగాక! (అని తోఁకను బెంచి, ప్రోవ కడ్డముగ నిడి మార్గమధ్యమందుఁ బరుండియుండును)

నార—సీ॥ అలకాధిపతిసైనికులకు భీమునకును
గలనైన నెఱుఁగని కయ్య మొదవె
దుర్యో—కయ్యంబునకుఁ గల కారణం బెయ్యది
చయ్యనఁ దెల్పుమీ సంయమీంద్ర
నార—కనకాబ్జముల నిమ్మ టనియున్న నీకున్న
వైరంబు పొసఁగె నో పార్థివేంద్ర
దుర్యో—కనకాబ్జముల నేల కావలెనంచు నా
పాండుతనూజుండు వారిఁ గోరె?

నార—గీ॥ వనవిహారంబు సేయుచు వాయుసుతుఁడుఁ
గృష్ణయును వనమున సంచరింపుచుండ
నొక్క కనకాబ్జమును గాంచి యువిద యట్టి
విరులఁ దెమ్మంచుఁ గోరె నా భీమసేను.

అందుల కాతం డప్పొరుల వారి నిమ్మంచు నడిగె.

దుర్యో—సరి సరి. అదియా కారణము! తరువాత?

నార—తరువాత నేమున్న యది? అన్వార్త విని కలఁకఁ జెందిన మనంబుఁ గలవాఁడై భూసురాళితోడను, పాంచాలితోడను బదరికావనంబున నుండి ధర్మనందనుఁ డిప్పుడే మరున్నందనుఁ గలయఁబోవుచున్నాఁడు. పాప మా సమరభీకరుం డగు నర్జునుం డమరావతీపురంబున కేగి యింకను రాఁడయ్యె. ఇంతకు,

ఉ॥ అక్కట యక్షసైన్యనిచయంబులు క్రూరత భీమసేను నే
యిక్కటు లందఁ జేయునో? మహీధవ! యెంతటివీరుఁడైన దా
నొక్కనిపోరనేర్చునె యనిక బదిమందికి నొక్కఁడైన వోఁ?
జిక్కదె సర్పమొండు చలిచీమ లనేకము గూడివచ్చినన్॥

కావున నో విరాగ్రగణ్యా! నీ వేగి భీమసేను విడిపించి కీర్తి చంద్రికల దిగంతములఁ బర్వఁ జేయుము. సాటిలేని త్ర్యక్షనాథుఁడవు. నీసమ్ముఖమ్మున లెక్క కెక్కుడగు యోధవరు లెందఱు లున్న వారలు.

చ॥ మనుజపతీంద్ర! నీయనుఁగు । మామయువస్థను జూచినాఁడ వా
దనుజుని భీమగాత్రుప్రతి । ధాటియుఁ గంటివి; హాని గాన్పఁగా
జనున ధరిత్రి నెవ్వఁడికి? । సాఁగఁగనేర్చు న సాహసంబు లిం
కను మది బీరము౯ విడిచి । కౌరవకోటికి రక్షసేయుమీ॥

అది యెట్లంటేని, నీవిప్పట్టున నా రక్కసునితోడఁ జెలిమిం జేయుటయె. అదిగాక వేఱొక తెఱవు గన్పట్టదు. ఇది ముమ్మాటికి సత్యము. నీవిటు లొనర్పవేని, కరిపురిపై నాన నేటితో సరియని యెఱుంగుము. వీని సామాన్యనక్తంచరుండని తలంచితివి కాఁబోలు! ఈతం డాదశకంఠు సంతతి మేటిసుమీ!

దుర్యో—(తల పంకించి, వంచి, తనలో) ఆహా! ఇంకెయ్యది తెఱవు? వీరిట్లు వుల్లవిరుపుమాట లాడుచున్నారే. ఇంక కర్తవ్యమేమి? పుత్ర, భ్రాతృ, సుహృ, ద్బాంధవులెల్లరు నీరాత్రించరుచే ధాత్రిఁ గూలిరి. కావున, నిప్పట్టున పితృవచనానుసరణి నా యసురునితో నేస్తమొనర్పుటయే ప్రశస్తమనితోఁచెడిని. కాని వీని నెట్టులఁ బల్కరింతు? కోపానలజ్వాలలఁ బర్వఁజేయుచు వచ్చుచున్నాఁడే! వీని నెవ్విధిఁ బ్రసన్నునిం జేయఁజాలుదు? (ఆలోచించి) సరిసరి. ఇప్పుడొక యుక్తి తోఁచినది. అదిగో! రాక్షసుఁడు సమీపించుచున్నవాఁడు. ఎదురుగాఁ బోయెదగాక!

ఘటో—(ప్రవేశించుచు) దుర్యోధనా!

ఉ॥ మించినవేడ్కఁ బాండవుల । మేదిని గూల్చెదనంచు నాత్మ నూ
హించి వనాంతరస్థలి క । హీనపరాక్రమమొప్ప వచ్చి, వే
కాంచితె కర్ణునిన్ శకుని । గాలునిప్రోలున కేగనుండ, నో
వంచక! వారి వీడిచనఁ, బాడియె, పోయెను రస్సు వారితోన్.

ఛీ! చిక్కితివా! నీవిం కెందుబోయెదవు?

దుర్యో—(ఎదురుగా బిరబిరఁ జని కౌఁగలించుకొని) కుమారా! భీమనందనా! నీకిది న్యాయమా? నా సోదరులను పాండవులపాటు

